## ఎమ్మెల్యే పద్మారావుకు నేతల శుభాకాంక్షలు



అడ్డగుట్ట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్‌ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను బుధవారం అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన శాంతినగర్‌ బీఆర్‌ఎస్‌ నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్‌ఎస్‌ నేతలు అమర్‌ బన్సోడే, శ్రీనివాస్‌గౌడ్‌, గోనె శ్రీను తదితరులు ఉన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్‌: మాజీ మంత్రి, సనత్‌నగర్‌ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## డీఆర్‌ఎంకు మజ్దూర్‌ యూనియన్‌ నేతల శుభాకాంక్షలు



అడ్డగుట్ట: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్‌ సంచాలన్‌ భవన్‌లో డీఆర్‌ఎం భరతేష్‌కుమార్‌ను మజ్దూర్‌ యూనియన్‌ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మజ్దూర్‌ యూనియన్‌ సికింద్రాబాద్‌ డివిజనల్‌ సెక్రటరీ రవీంద్‌, అధ్యక్షుడు ఖాజబాబ, కోశాధికారి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ ఆలయ కేలండర్‌ ఆవిష్కరణ



సనత్‌నగర్‌: బల్కంపేట ఎల్లమ్మ ఆలయ కమిటీ మాజీ సభ్యుడు, గ్రీన్‌సిటీ అధినేత సుబ్బరాజు ఆధ్వర్యంలో రూపొందించిన బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ అమ్మవారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## తార్నాక బీజేపీ కార్యాలయంలో వేడుకలు



కేక్‌ కట్‌ చేస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి

లాలాపేట: తార్నాకలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి పాల్గొని కేక్‌ కట్‌ చేశారు. కార్యక్రమంలో బిజేపీ మహంకాళి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న, కొన్నె సంపత్‌, మణి, చరణ్‌, రాజ్‌కుమార్‌,కృష్ణ, శ్రీనివాస్‌, మురళి, మణికంఠ, శ్రీధర్‌ తదితరులున్నారు.

## సందడిగా మౌంట్‌ పాఠశాల వార్షికోత్సవం



విద్యార్థులు చేస్తున్న నృత్య ప్రదర్శనలు

రాంగోపాల్‌పేట్‌: అమీర్‌పేట్‌లోని మౌంట్‌ పాఠశాల వార్షికోత్సవం బుధవారం సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఘనంగా జరిగింది. చిన్నారుల చేసిన జానపద నృత్యాలు, క్లాసికల్‌ డ్యాన్సులు, వెస్ట్రన్‌ డ్యాన్సులు అలరించాయి. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలు అందరిని కట్టిపడేశాయి. ప్రిన్సిపాల్‌ సెక్రటరి వీఎస్‌ విష్ణు పాల్గొన్నారు.



శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామిని వెన్నతో అలంకరించిన దృశ్యం..



ప్రత్యేక అలంకరణలో సరస్వతీదేవి..



శ్రీవినాయకస్వామి అలంకరణ..



శ్రీదత్తాత్రేయస్వామి అలంకరణ..



ప్రత్యేక అలంకరణలో శ్రీదుర్గాదేవి...

## దివ్యాలంకరణలో దేవతామూర్తులు

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. దేవతామూర్తులు దివ్య అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు కావడంతో సనత్‌నగర్‌ హనుమాన్‌ దేవాలయంలోని వివిధ ఆలయాల అర్చకులు విశేష అలంకారాలు చేసేందుకు పోటీపడ్డారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆయా ఆలయాల వద్ద బారులుదీరారు. ఈఓ సత్యనారాయణ పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు పరాశరం రవీంద్రాచార్యులతో పాటు అర్చకులు గోపాల్‌జోషి, సుదర్శనాచార్యులు, రిపుంజయశర్మ, వెంకటేష్‌ తదితర అర్చకులు స్వామివార్లను, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. – సనత్‌నగర్‌

# అంబరాన్నంటిన సంబరాలు



ఎమ్మెల్యే తలసానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అమీర్‌పేట డివిజన్‌ నేతలు

సనత్‌నగర్‌: న్యూఇయర్‌ సంబరాల జోష్‌ అంబరాన్నంటింది. 2025 కొత్త సంవత్సరానికి సనత్‌నగర్‌ నియోజకవర్గ ప్రజానీకం ఘనస్వాగతం పలికింది. కుటుంబసభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్‌లు కట్‌ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. మంగళవారం రాత్రంతా నియోజకవర్గ వీధులన్నీ యువత కేరింతలతో హోరెత్తాయి. కాలనీలోని కమ్యూనిటీ హాళ్లు, అపార్ట్‌మెంట్ల సెల్లార్లు న్యూఇయర్‌ జోష్‌తో 'కొత్త' శోభను సంతరించుకున్నాయి. అదే రోజు రాత్రి నుంచే ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడంలో మహిళలు, యువతులు నిమగ్నమయ్యారు. గుడ్‌ బై 2024...వెల్‌కమ్‌ 2025 అంటూ ముంగిళ్ళలో ఆకట్టుకునేలా ముగ్గులు వేశారు. అలాగే కొత్త ఏడాది సుఖ సంతోషాలు ప్రసాదించాలని మొదటి రోజు దేవాలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సనత్‌నగర్‌ సెయింట్‌ థెరిస్సా, మెథడిస్ట్‌ చర్చి, ఎంబీ ఇమానుయేల్‌ చర్చి, బాప్టిస్ట్‌ చర్చి, బల్కంపేట్‌ యునైటెడ్‌ చర్చి తదితర ప్రార్థనా మందిరాలను విద్యుద్దీపాలతో శోభయామానంగా తీర్చిదిద్దారు.

**ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలి: ఎమ్మెల్యే తలసాని..**

కొత్త సంవత్సరంలో ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని మాజీ మంత్రి, సనత్‌నగర్‌ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని కార్యాలయం వద్ద సనత్‌నగర్‌ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లకు చెందిన పలువురు నాయకులు, కాలనీల ప్రజలు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మద్యం తాగి..వాహనం నడిపి..

- నార్త్‌జోన్‌ ట్రాఫిక్‌ పరిధిలో పట్టుబడ్డ 205 మంది
- ట్రిఫుల్‌ రైడింగ్‌లో మరో 76 మంది





డ్రంకన్‌ డ్రైవ్‌లో వాహనదారుడికి మౌత్‌ ఎనలైజర్‌ టెస్ట్‌ను నిర్వహిస్తున్న నార్త్‌జోన్‌ ట్రాఫిక్‌ ఏసీపీ శంకర్‌రాజు

సనత్‌నగర్‌: న్యూఇయర్‌ వేడుకల వేళ..మద్యంతాగి వాహనాలు నడుపుతూ నార్త్‌జోన్‌ ట్రాఫిక్‌ పరిధిలో 205 మంది పట్టుబడ్డారు. ట్రాఫిక్‌ ఏసీపీ శంకర్‌రాజు పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది ఆరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో మొత్తం 13 చోట్ల డ్రంకన్‌ డ్రైవ్‌ కార్యక్రమాన్ని నిర్వహించారు. బేగంపేట పోలీస్‌స్టేషన్‌ పరిధిలో మూడు చోట్ల డ్రంకన్‌ డ్రైవ్‌లు జరగ్గా, గోపాలపురం, మహంకాళి, మారేడ్‌పల్లి, తిరుమలగిరి, బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్లలో రెండేసి చోట్ల మంగళవారం రాత్రి 8 గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున 5 గంటల వరకు ఈ డ్రైవ్‌ను కొనసాగించారు. ఆయా పోలీస్‌స్టేషన్ల వ్యాప్తంగా 205 మంది డ్రంకన్‌ డ్రైవ్‌లో పట్టుబడగా, మరో 76 మంది ట్రిఫుల్‌ రైడింగ్‌లో పట్టుబడ్డారు. అత్యధికంగా బేగంపేట పోలీస్‌స్టేషన్‌ పరిధిలో 50 మంది మద్యంతాగివాహనం నడిపి పట్టుబడ్డారు. అలాగే మరో 26 మంది ట్రిఫుల్‌ రైడింగ్‌ చేస్తూ దొరికారు. అలాగే గోపాలపురం ట్రాఫిక్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో 27 మంది, మహంకాళి ట్రాఫిక్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో 33, మారేడ్‌పల్లి ట్రాఫిక్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో 28, తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌ పరిధిలో 26, బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ పరిధిలో 41 మంది పట్టుబడగా వారందరికీ జరిమానాలు విధించారు. ఆరు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనదారులు 175 మంది, కార్లు నడుపుతూ 29 మంది, ఒక ఆటోడ్రైవర్‌ ఉన్నారు.

# మద్యం, డ్రగ్స్‌కు బానిస కావొద్దు



మద్యం, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తుకారాంగేట్‌లో ప్రచారం చేస్తున్న డీబీఎఫ్‌ నాయకులు

అడ్డగుట్ట: యువత మద్యం, డ్రగ్స్‌కు బానిసలుగా మారవద్దని దళిత బహుజన ఫ్రంట్‌ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు. బుధవారం తుకారాంగేట్‌లో డిబిఎఫ్‌ ఆధ్వర్యంలో మద్యం, డ్రగ్స్‌ వ్యతిరేక ప్రచారోద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులి కల్పన మాట్లాడుతూ యువత డ్రగ్స్‌, మద్యానికి బానిసలై భవిష్యత్తు గందరగోళంగా మార్చుకుంటున్నారన్నారు. మద్యం, డ్రగ్స్‌ వల్ల కుటుంబాలు చితికిపోతున్నాయని, మహిళలపై హింస, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్‌ నగర కన్వీనర్‌ ఉమక్క, బన్నమ్మ అనూష, భవాని తదితరులు పాల్గొన్నారు.

## 3న బీసీ మహాసభను విజయవంతం చేయండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఈ నెల 3న ఇందిరా పార్క్‌ వద్ద జరిగే బీసీల మహాసభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్వీ, తెలంగాణ జాగృతి విద్యార్థి నేతలు కోరారు. బుధవారం ఓయూ ఆర్ట్స్‌ కాలేజీ ఎదుట మహాసభల కోసం రూపొందించిన వాల్‌ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు బొడ్డుపల్లి లింగం, కె.విజయ్‌ రావు, మన అశోక్‌యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యార్థి నేతలు

## వీల్‌ చైర్స్‌ అందజేత



రైల్వే ఆస్పత్రికి వీల్‌ చైర్స్‌ అందజేస్తున్న హెల్త్‌కేర్‌ వలంటీర్‌ మొహమ్మద్‌ మక్దూమ్‌

కాచిగూడ: ఆల్‌ ఇండియా రిటైర్డ్‌ రైల్వే ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో అంబర్‌పేటకు చెందిన హెల్త్‌కేర్‌ వలంటీర్‌ మొహమ్మద్‌ మక్దూమ్‌ బుధవారం లాలాగూడలోని రైల్వే ఆస్పత్రికు వీల్‌చైర్స్‌ను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మెడికల్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ శివ నారా ప్రసాద్‌, ఎఐఆర్‌ఎఫ్‌ అధ్యక్షుడు ఎస్‌.శ్రీధర్‌, పి.యుగంధర్‌, కేఎస్‌ స్వామి, ఎస్‌ఆర్‌సి రాజు, కృష్ణకుమారి, అనిల్‌ కుమార్‌, పూర్ణరావు, గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు..

సనత్‌నగర్‌: ఈఎస్‌ఐ సబ్‌స్టేషన్‌ పరిధిలోని విద్యుత్‌ ఫీడర్‌ మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదని గ్రీన్‌ల్యాండ్స్‌ సీబీడీ ఏడీఈ చరణ్‌సింగ్‌ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఐఏఎస్‌ క్వార్టర్స్‌ ఫీడర్‌ పరిధిలోని శ్రీనివాసకాలనీ ఈస్ట్‌, 2ఆర్‌టీ, ఎస్సార్‌నగర్‌ బస్టాప్‌ వెనుక ప్రాంతం, గాయత్రీనగర్‌, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్‌ నివాస ప్రాంతంలో విద్యుత్‌ కోత ఉంటుందని పేర్కొన్నారు.

## కూరగాయల ధరలు



సనత్‌నగర్‌: ఎర్రగడ్డ రైతుబజార్‌లో (కిలో.. రూపాయల్లో..) టమాటా 11, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 18, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జీమిర్చి 23, క్యాప్సికమ్‌ 50, పచ్చ కాకర 35, పందిరి బీర 38, క్యాబేజీ 15, క్యారెట్‌ 37, దొండ 35, గుండుబీన్స్‌ 55, గింజ చిక్కుడు 45, గోకరకాయ 35, కీర 13, దోసకాయ 21, బీట్‌రూట్‌ 37, ఉల్లిగడ్డ 35, ఆలుగడ్డ 26, చామగడ్డ 35, మొరంగడ్డ 28, కందగడ్డ 45, సొరకాయ 11, పొట్లకాయ 15, అరటికాయ 8, మునగకాయ 4–5, ముల్లంగి 5–6. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

## సీఎం కార్యాలయంలో బీసీ ఐఏఎస్‌ను నియమించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: సీఎం కార్యాలయంలో బీసీ ఐఏఎస్‌ అధికారిని నియమించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్‌ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓయూ ఆర్ట్స్‌ కాలేజీ ఎదుట మాట్లాడుతూ కీలక పదవుల్లో బలహీన వార్గలకు చెందిన ఐఏఎస్‌, ఏపీఎస్‌ అధికారులకు నియమించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్‌ పాలకులు గత ప్రభుత్వంలాగే బీసీ అధికారులను చిన్నచూపు చూస్తోందన్నారు.

## డ్రంక్‌ అండ్‌ డ్రైవ్‌లో 84 మందిపై కేసు ..

అమీర్‌పేట: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎస్‌ఆర్‌నగర్‌ ట్రాఫిక్‌ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మంగళవారం రాత్రి ఎస్‌ఆర్‌నగర్‌ మెట్రో రైలు స్టేషన్‌,భారతీయ విద్యాభవన్‌ వద్ద నిర్వహించగా మద్యంతాగివాహనాలు నడిపిన 84 మందిపై కేసులు నమోదు చేసి వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్‌పెక్టర్‌ సైదులు తెలిపారు.



కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో గ్రేటర్‌ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా తదితరులు

# లష్కర్‌లో నూతనోత్సాహం

**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

చిలకలగూడ: లష్కర్‌లోని పలు ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు బుధవారం సందడిగా జరుపుకున్నారు. ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పార్టీ కార్యాలయాలు, పార్కుల వద్ద కేక్‌లు కట్‌ చేసి సంబరాలు జరుపుకున్నారు. శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం నేతృత్వంలో రూపొందించిన కేలండర్‌ను నిర్వాహకులు ఆవిష్కరించారు. చిలకలగూడ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో టీపీసీసీ గ్రేటర్‌ ఉపాధ్యక్షుడు నాగులూరి సాయిబాబా కేక్‌ కట్‌ చేశారు. పెద్దసంఖ్యలో కాంగ్రెస్‌ శ్రేణులు పాల్గొన్నాయి. చిలకలగూడ పార్కులో సికింద్రాబాద్‌ షటిల్‌ రైడర్స్‌ నేతృత్వంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయిబాబా సమేత బాలాంజనేయస్వామి ఆలయంలో కేలండర్‌ ఆవిష్కరించారు. సికింద్రాబాద్‌ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్‌, సీతాఫల్‌మండి కార్పోరేటర్‌ సామల హేమలు ప్రజలకు న్యూఇయర్‌ శుభాకాంక్షలు తెలిపారు.



చిలకలగూడ పార్కులో..



కేలండర్‌ ఆవిష్కరిస్తున్న శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్వాహకులు



బాలాంజనేయస్వామి ఆలయంలో కేలండర్‌ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన నాయకులు





ముఖ్యమంత్రిని కలిసిన విశాల్‌ సూదం, గౌరీశంకర్‌

సనత్‌నగర్‌: బేగంపేటకు చెందిన సీనియర్‌ కాంగ్రెస్‌ నేత విశాల్‌సూదం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి, ఖైరతాబాద్‌ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి సీఎం నివాసంలో రేవంత్‌ను కలిసి న్యూఇయర్‌ గ్రీటింగ్స్‌ను అందజేశారు.

రాంగోపాల్‌పేట్‌: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఏఐసీసీ సభ్యులు కటారి గౌరిశంకర్‌ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్‌ పార్టీ నగర నాయకులు కటారి మహేష్‌ తదితరులు ఉన్నారు.

# పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకే పదవులు



ఎమ్మెల్యే శ్రీగణేశ్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్‌ నేత పి. ప్రభాకర్‌

కంటోన్మెంట్‌: కాంగ్రెస్‌ పార్టీ బలోపేతం చేసే కార్యకర్తలకే రాబోయే రోజుల్లో నామినేటెడ్‌ పదవులు దక్కుతాయని ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ స్పష్టం చేశారు. నియోజకవర్గం పరిధిలోని పలు దేవాలయాలు, మార్కెట్‌ కమిటీ తదితర నామినేటెడ్‌ పదవులను త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలకు పార్టీ బలోపేతానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సికింద్రాబాద్‌ గణపతి దేవాలయ పాలకమండలిలో అవకాశం కల్పించాలని రెజిమెంటల్‌ బజార్‌ కు చెందిన పి.ప్రభాకర్‌, ఎమ్మెల్యే శ్రీగణేష్‌ కు విజ్ఞప్తి చేశారు.

# ఎన్‌ఐఈపీఐడీతో ఎన్‌టీపీసీ ఒప్పందం



ఎంఓయూతో అధికారులు

బన్సీలాలోపేట్‌: నేషనల్‌ థర్మల్‌ పవర్‌ కార్పొరేషన్‌(ఎన్‌టీపీసీ) సంస్థ జాతీయ మేథో వైకల్యం గల వ్యక్తుల సాధికారత సంస్థ (ఎన్‌ఐఈపీఐడీ)తో ఒప్పందం చేసుకుంది. సీఎస్‌ఆర్‌ కార్యక్రమంలో భాగంగా ఎన్‌టీపీసీ సంస్థ ఎన్‌ఐఈపీఐడీకి వివిధ రకాలైన సహాయ సహకారాలు అందజేయడానికి వీలుగా కవాడిగూడలోని ఎన్‌టీపీసీ కార్యాలయంలో ఈ ఒప్పందం చేసుకుంది. ఎన్‌టీపీసీ సంస్థ సమాజంలోని వివిధ రకాల సంస్థలు, సామూహికాలకు సామాజిక సేవా బాధ్యత(సీఎస్‌ఆర్‌) కింద ఆర్థిక తొడ్పాటునందిస్తుంది. కార్యక్రమలో ఎన్‌టీపీసీ జీఎం-హెచ్‌ఆర్‌ పాణిగ్రాహి, పీఆర్వో ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.